## పేట కలెక్టర్‌గా ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్‌గా ఐఏఎస్ 2018. బ్యాచ్‌కు చెందిన సి.ప్రియాంకను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రియాంక ప్రస్తుతం ఐ&పీఆర్ ప్రత్యేక కమిషనర్ జీఏ(ఐ&పీఆర్) శాఖకు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా ఉన్నారు. నారాయణపేట్ కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్‌గా ప్రభుత్వం నియమించింది.



కాగా ఇక్కడ కలెక్టర్‌గా ఉన్న ప్రతీక్ జైన్ సంగారెడ్డి కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ప్రతీక్ జైన్ కేవలం రెండు నెలలకే బదిలీ కావడం చర్చాంశనీయంగా మారింది.

## టీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతం

**- టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాస్**

**నారాయణపేట ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ఆవిర్భావ సభ విజయవంతం అయిందని నారాయణపేట జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ అన్నారు. సభకు తరలివచ్చి విజయవంతం చేసిన నారాయణపేట జిల్లా ప్రజలకు, వివిధ మండలాల నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ ముఖ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీకి మీ అందరి సహకారం అందించి ముందుకు నడపా లనికోరారు.పాంచజన్యం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం వంటి పథకాల ద్వారా ప్రజలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కల్వకుంట్ల కవిత కు ధన్యవాదాలు తెలిపారు.



## అర్హులైన అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి : టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) అధ్యక్షులు మాధవరావు

**వీపనగండ్ల ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** జిల్లా పరిధిలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు డి మాధవరావు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసినట్లు, జర్నలిస్టుల విన్నపాన్ని ఓపికతో విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అర్హులైన అందరికీ అక్రిడేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# ప్రజాభ్యుదయం కొరకే ప్రభుత్వ నిర్ణయాలు : ఎమ్మెల్యే బండ్ల

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** తెలంగాణలో ఏప్రిల్ 26, 2026 నుండి తొలి డిజిటల్ జనగణన ప్రారంభమైంది. ఏప్రిల్ 1, 2026 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు ఇళ్ల జాబితా ప్రక్రియ జరుగుతుందని గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఇండ్ల జాబితా ఇండ్ల గణన జనాభా లెక్కల ఆన్‌లైన్‌ను గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జనగణన, ఇండ్ల జాబితా, ఇండ్ల జనం ప్రక్రియను ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలు se.census.gov.in వెబ్‌సైట్‌లో మే 10 వరకు ఉదయం 6 నుండి అర్ధరాత్రి 12 గంటల మధ్య తమ వివరాలను ఆన్‌లైన్‌లో స్వీయ గణన చేసుకోవచ్చు.

**ప్రక్రియ :** తెలంగాణలో ఇళ్ల జాబితా (HLO) మొదటి దశ, ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు జరుగుతుంది సిబ్బంది ఇంటికి రాకముందే ప్రజలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో se.census.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చని,ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి మే 10 వరకు సమయం ఉందని, సంక్షేమ పథకాలు, జనాభా లెక్కలు, విద్య, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన డేటా సేకరణకు ఈ జనగణన ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ జానకిరామ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో ఘనంగా వాసవిమాత జయంతి ఉత్సవాలు



**నారాయణపేట, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మొదటిసారిగా శ్రీవాసవి మాత జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలమేరకు ఆదివారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజావా ణి ఆఫీస్ నందు జిల్లా క్రీడాశాఖ అధికారి శెట్టి వెంకటేష్ ఏవో శ్రీధర్ ఆధ్వర్యంలో వాసవి మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్య క్షులు సుంకు ఉమేష్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి కొత్త శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డికి, స్థానిక మంత్రి వాకిటి శ్రీహరికి, కల్వ సుజాతకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవై శ్య మహాసభ జనరల్ సెక్రటరీ శ్రీ కట్టా సురేష్, శ్రీనివాస్ శెట్టి, సతీష్ పాలాది, డాక్టర్ శివ ప్రసాద్, బొడ్డు శివప్రసాద్ పూరి వెంకటేష్, జగదీశ్, అనుపూర్ రఘునాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల పెళ్లికి పెళ్లి కానుక

**- నూతన వస్త్రాలు అందజేసిన శటమోని రామచంద్రయ్య యాదవ్**

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 26 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన 5వ వార్డులోని జల్లాపురం రంగన్న తండ్రి కిష్టన్న వారి కుమార్తె మరియు తోక వాడకు చెందిన కోమారి లక్ష్మి భర్త కీర్తి శేషులు కోమారి వెంకటయ్యవారి కుమార్తెల పెళ్లికి నూతన వస్త్రాలు అందజేసిన శ్రీరంగాపూర్ శటమోని రామచంద్రయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు కుమ్మరి గోవిందు మండల కాంగ్రెస్ నాయకులు విష్ణు ముదిరాజ్, రామరాజు, ఆశన్న, బహుజన రమేష్, సమీర్, వార్డు మెంబర్లు యం.డీ నవీద్, భాస్కర్, కుమ్మరి రాజేశ్వరి సురేష్, చిట్టెమ్మ కురుమన్న, కార్యకర్తలు కుమ్మరి తిరుపతయ్య, మరియు చంద్రశేఖర్ మాజీ వార్డ్ మెంబర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రారంభమైన చౌడేశ్వరి మాత మహోత్సవాలు

**- కన్నుల పండుగగా గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన**



**నారాయణపేట ఏప్రిల్ 26 (జనంసాక్షి):** నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్గ్రామంలో గల చౌడేశ్వరి మాత దేవాలయంలో దేవాంగ సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం శ్రీ చౌడేశ్వరిమాతకు కుంభోత్సవ వేడుకలు ఆదివారం నుండి భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం మొదటి రోజు తెల్లవారుజామున అమ్మవారికి మహా అభిషేకం పసుపు కుంకుమాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదపండితులు వెంకుశాస్త్రి మంత్రోచ్ఛారణలతో మహాగణపతి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంతో పాటు ఉదయం 10 గంటలకు దంపతులచేత యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవాలకు వివిధ గ్రామాల భక్తులు తరలివచ్చి అమ్మవారి కుంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు. సోమవారం 27న మహిళల చేత సామూహిక కుంకుమార్చన, కలశ ఊరేగింపుక 28న మంగళవారం కుంభోత్సవ కార్యక్రమం పురందరులచే విశేష కార్యక్రమం చేపట్టేందుకు దేవాంగ సమాజం సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. వేడుకలకు దేవాంగ సమాజం సభ్యులతో పాటు గ్రామస్తులు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావాలని జాజా పూర్ దేవాంగ సమాజం సభ్యులు కోరారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా 9వ కలెక్టర్‌గా హేమంత కేశవ్ పాటీల్ బాధ్యతల స్వీకరణ

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా 9వ కలెక్టర్‌గా 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి హేమంత కేశవ్ పాటీల్ ఆదివారం అధికార బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బాధ్యతల నుంచి రిలీవ్ అవుతూ, నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఇప్పటివరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్‌గా సేవలందిస్తున్న హేమంత కేశవ్ పాటీల్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మేరకు ఆయన తక్షణమే బాధ్యతలు చేపట్టారు.బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది నూతన కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అత్యంత ముఖ్యమని, ప్రతి అధికారి తన బాధ్యతలను నిబద్ధతతో, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు.





ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలస్యం ఉండకూడదని ఆదేశించారు.జిల్లా అభివృద్ధికి సంబంధించి వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల రంగాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పాఠశాలల నాణ్యత, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, సమర్థవంతమైన పరిష్కార మార్గాలు కనుగొనడం తన విధానమని, జిల్లా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తానని హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు.

# ఖరీఫ్ సాగుకు రైతులకు శాస్త్రవేత్త డాక్టర్ టి.రాజేశ్వర్ రెడ్డి మార్గదర్శకాలు

**- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు**

**నారాయణపేట, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** జిల్లా రైతులకు వానాకాలం (ఖరీఫ్) సాగుపై శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కార్యక్రమ ఇన్‌చార్జి శాస్త్రవేత్త డాక్టర్ టి.రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుంచి మే 23 వరకు నెలరోజుల పాటు కొనసాగనుంది. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 40 గ్రామాల్లో ఐదు శాస్త్రవేత్తల బృందాలు పర్యటిస్తూ రైతులకు ప్రత్యక్షంగా శిక్షణ అందించనున్నాయి.వ్యవసాయ రంగంలో పాటించాల్సిన ఆధునిక పద్ధతులు, శాస్త్రీయ సూచనలు నేరుగా రైతుల వద్దకే చేరేలా ఈ కార్యక్రమాన్ని వర్షాకాలానికి ముందుగానే చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ పరిశోధన కేంద్రాల్లో పనిచేస్తున్న నిపుణులు రైతులు ఖరీఫ్ పంటల సాగులో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు సూచించనున్నారు. ఈ శిక్షణల్లో మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల ఎంపిక, మెరుగైన విత్తన రకాలు, ఎరువుల యాజమాన్యం, యూరియా వినియోగం తగ్గింపు, సమతుల్య పోషకాలు అందించే విధానం, నేల ద్వారా వ్యాపించే తెగుళ్లు, పురుగుల నియంత్రణకు విత్తనశుద్ధి, సాగునీటి పొదుపు వంటి అంశాలపై ఉదయం 9 గంటల నుంచి వివరాలు తెలియజేస్తారు. జిల్లాలోని కోస్గి, మగనూర్, నారాయణపేట, మద్దూర్, కృష్ణ, మక్తల్, ధన్వాడ, మరికల్, ఉట్కూర్ మండలాల్లోని రైతు వేదికల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వ్యవసాయ శాఖతో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధి పొందాలని డాక్టర్ టి. రాజేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.




# జిల్లా నూతన సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాన్ సింగ్



**మక్తల్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆదేశాల మేరకు మక్తల్ ప్రాథమిక పాఠశాలలో నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశము, ఎన్నికల సమావేశాన్ని అధ్యక్షుడు తాన్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా సీనియర్ అడ్వకేట్ ఏ. అడమ్స్, మక్తల్ సీనియర్ అడ్వకేట్ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా నూతన సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులుగా తాన్ సింగ్ రాజ్ పురోహిత్, ఉపాధ్యక్షులుగా విష్ణువర్ధన్ రెడ్డి, అబ్దుల్ రావూఫ్, మీనా కుమారి పిఈటి, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, సంయుక్త కార్యదర్శులు బి. అంబదాస్, ఏ. శ్రీవాణి పీఈటి, కోశాధికారి బీ.రూప పిడి, నిర్వాహణ కార్యదర్శి బి.దామోదర్ పిఈటి, కార్యవర్గ సభ్యులు, ఏ.రేణుక పిడి, జి.చంద్రకళ పిఈటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సైక్లింగ్ అసోసియేషన్ ద్వారా నారాయణపేట జిల్లా క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. జిల్లా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి మాట్లాడుతూ సైకలింగ్ క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**- 108 మంది కన్నె పిల్లలచే కళశ ఊరేగింపు**
**- అమ్మవారికి ఒడిబియ్యం వేస్తున్న మహిళలు**



**మక్తల్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. మొదటగా ఉదయం 5.45 నిమిషాలకు పడమటి ఆంజనేయ స్వామి పుష్కరిణిలో బ్రాహ్మణ వేద పండితుల మంత్రోచరణలచే అమ్మవారి కలశాలకు పూజా చేసి అనంతరం 108 మంది కన్నెపిల్లలచే పడమటి ఆంజనేయ స్వామి కోనేరు నుండి వాసవి దేవాలయం వరకు వాసవి మాత పాటలతో భజనలు చేస్తూ, సన్నాయి వాయిద్యాలతో మక్తల్ పట్టణ పురవీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర శోభాయమానంగా కొనసాగింది. ఇట్టి శోభాయాత్రను చిన్నారులు, మహిళలు, పురుషులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. అనంతరం 108 కళాశాల కన్నెపిల్లల ఊరేగింపు అమ్మవారి ఆలయ ప్రాంగణం చేరుకొని దేవాలయం చుట్టూ తిరుగుతూ అమ్మవారి మూలవిరాట్‌కు వేదమంత్రాలతో అభిషేకము చేశారు. అనంతరం సామూహిక కుంకుమార్చన, పారాయణం, అమ్మవారికి ఒడిబియ్యము, పల్లకి సేవ, డోలారోహణము, మహ మంగళహారతి అన్న ప్రసాద వితరణ చేశారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** వనపర్తి ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దినేష్ వాళ్ల తమ్ముడువివాహ వేడుకకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై పృథ్వీరాజ్, కీర్తనకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వనపర్తి పట్టణం ఆరో వార్డ్‌కు చెందిన లక్ష్మి, పరమేష్‌ల కూతురు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై దీపిక పవన్ కుమార్ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.చిట్యాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటస్వామి కుమారుని వివాహ వేడుక కు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు హాజరై భాను ప్రకాష్, విద్య నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.తిప్పాయిపల్లి మహేశ్వర్ రెడ్డి కూతురు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు హాజరై శ్రయడ భరత్ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, వనపర్తి మండల్ మాజీ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు పాండు రావు, మహేశ్వర్ రెడ్డి, బందు మిత్రులు పాల్గొన్నారు.

# సొంతింటితో కల సాకారం

**- మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**



**పెబ్బేరు ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** పేదల ఆత్మగౌరవం సొంతిళ్ళు సహకారం మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పుర పరిధిలోని 7,వ వార్డులోని వడ్ల నారాయణ చారి, నాగమ్మ, 8వ వార్డులోని శీలం బిసన్న, వెంకటేశ్వరమ్మలు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.

**లబ్ధిదారుల మహా ఆనందం...**

ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో మగ్గుతున్న తమకు, నేడు సొంత ఇంటి యజమానులను చేసిన ప్రభుత్వానికి, సహకరించిన చైర్మన్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్, మాజి సర్పంచ్ సురేందర్ గౌడ్,డైరెక్టర్లు రామన్ గౌడు, మోతే రాముడు, బుర్రమోని రాములు యాదవ్, రణధీర్ రెడ్డి, రంగం నరసింహ, గోల వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



**గట్టు ఏప్రిల్ 26 (జనంసాక్షి);** గట్టు మండల కేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సోమవారం ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి పూజా కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల ఆర్యవైశ్య సోదరులు జయంతి వేడుకలలో పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఆర్యవైశ్య జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు నవీన్ కుమార్ శెట్టి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పల్లవిరేష్ శెట్టి, డాక్టర్ వెంకటేష్, ఇటికి ఆంజనేయులు శెట్టి, రాఘవేంద్ర గుప్తా, కృష్ణయ్య శెట్టి, నవీన్ శెట్టి, మహేష్ శెట్టి, శ్రీనివాసులు శెట్టి, కన్నయ్య, చరణ్, మహిళలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా వాసవి మాత జయంతి



**పెబ్బేరు ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** ఆర్యవైశ్యుల ఇలవేల్పు, ఆరాధ్య కుల దేవత శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఆదివారం వాసవిమాత ఆలయంలో కన్నుల పండువగా నిర్వహించారు. తెల్లవారు జామునే ఆలయ అర్చకులు కిట్టుస్వామి జగన్మాత వాసవి మాతకు పంచా మృతాభిషేకాలునిర్వహించి విశేషంగా అలంకరణ తో ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి నీరాజనం ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు, పురు షులు,పెద్దలు,యువతీ యువకులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం మహిళలు అమ్మవారిని విశేషంగా అలంకరించారు. వాసవిమాత పారాయణం చేసి మంగళహారతి ఇచ్చారు. తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కనకాంబరం పూలతో అమ్మవారికి కుంకుమాచర్చన నిర్వహించారు. పల్లకీసేవ, మంగళహారతి నీరాజనంతో ఆలయప్రాంగణం అంతా వాసవి కన్యకా పరమేశ్వరి నామస్మరణతో మారుమ్రోగింది.

## శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికార పండుగగా ప్రకటించిన సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి, హాజరయ్యారు. అనంతరం వనపర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వాసవి మాత జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు,అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్ (గజిని) దుర్గేష్ ముదిరాజ్

**- మండల అభివృద్ధి పనుల విషయమై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా...**
**- సానుకూలంగా స్పందించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి**



**కొల్చారం, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :** జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్‌ను కాంగ్రెస్ నాయకులు అప్పాజిపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని), మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మండల అభివృద్ధి పనుల కోసం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఇటీవల మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియామకం అయిన పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్‌ని మంత్రి అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే నాయకులను గుర్తించి వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్ లు తెలిపారు.

## జలాల్ పూర్ కావేరి సత్యనారాయణకు సేవరత్న అవార్డ్

**- సినీ నటులు సుమన్ చేతుల మీదుగా అందజేత**
**- ఆధ్యాత్మిక సేవకు మరో గుర్తింపు**
**- ఆధ్యాత్మిక శిక్షణతో అందరూ మెలగాలి**
**- మనం ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు**

**మాసాయిపేట్ ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** వెల్దుర్తి మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన కావేరి సత్యనారాయణ సేవరత్న నేషనల్ అవార్డు లభించింది అనతలు నిరాశ్రయేలు పేదలకు సేవలందించాలని లక్ష్యంతో కరుణాస్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవ అభినందియమని సినీ నిర్మతన్నారు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్లో నిర్వహించిన కార్యక్రమంలో సత్యనారాయణకు అవార్డుతో సత్కరించారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సినీ నటులు ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ శ్రీ శ్రీ కాళీమాత ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పలు వివాహాది శుభకార్యాలకు హాజరైనా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** వనపర్తి నియోజకవర్గంలోని పలు వివాహాది శుభ కార్యాలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం నాడు, పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే పీఆర్ఓ గోపాల్ అన్న కుమారుడి వివాహానికి, వనపర్తి పట్టణం గాంధీనగర్ చెందిన గంధం పృధ్వీరాజ్, కీర్తన వివాహానికి హాజరయ్యారు. నాగవరం చెందిన దయాకర్ జాహ్నవి వివాహానికి, అంకూర్ విష్ణువర్ధన్ రెడ్డి మనవడి డోలారోహణ కార్యక్రమానికి హాజరయ్యారు. చిట్యాల గ్రామానికి చెందిన భాను ప్రకాష్ వివాహానికి .దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ అంజలి వివాహానికి, తిప్పాయపల్లి గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి కూతురు వివాహానికి హాజరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, నాయకులు సాయి చరణ్ రెడ్డి, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు, జర్నలిస్టులు డి.మాధవరావు గంధం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాసిరెడ్డిపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చేర్యాల ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామ శివారులోని మాసిరెడ్డిపల్లి గ్రామంలో పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ కొమ్ము రవి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు సూర అనిత, నూనె శేఖర్, ఎండి హైమద్, భూమని భాస్కర్, హమాలి కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**వడ్డేపల్లి ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** శ్రీ పరాభవనమ సంవత్సర వైశాఖమాస శుక్ల దశమి రోజు అనగా 26 4 2026వ సంవత్సరంలో శాంతినగర్‌లో వెలసినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ప్రాత కాలం నుంచి అమ్మవారికి అభిషేకాలు పుష్పార్చనలు కుంకుమార్చనలు సాయంత్రం పల్లకి సేవ తదినంతరం హారతులు ఇచ్చారు. ఆలయానికి పూజల నిమిత్తం వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణలు చేసారు. అన్ని కార్యక్రమాలల్లో మహిళలు అన్నిటిలో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మలుపులు... సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



**మక్తల్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మండల పరిధిలోని అవసలోని పల్లి, పెద్ద జట్రం గ్రామాల మధ్య గల రహదారిపై మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయని రహదారిపై ఎలాంటి సుచిక బోర్డులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తక్షణమే సూచిక బోర్డులు ఏర్పాటు చేసి రహదారికి ఇరువైపున ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రహదారిపై నిరంతరం ద్విచక్రహ వాహనాలతో పాటు అనేక రకాల వాహనాలు తిరుగుతుంటాయని వాహనాలు ఒక్కసారిగా ఎదురెదురుగ తారసపడితే ప్రమాదానాలు జరగడంతో పాటు ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని కావున తక్షణమే ఆర్అండ్‌బి అధికారులు గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేసి పిచ్చి మొక్కలను తొలగించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం, ఏప్రిల్ 26, (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని అంసానిపల్లి వెంకటాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు ఎంతో మేలు చేస్తుందని ప్రతి మనిషి కూడా హుందాగా తన సొంత ఇల్లు నిర్మించుకొని వాళ్ళ జీవితాన్ని ఆనందంగా గడపడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు అందించి పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంసానిపల్లి మాజీ సర్పంచ్ మొన్నే శ్రీనివాస్, అప్పాజీపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని), వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దల రమేష్, సీనియర్ నాయకులు ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ భారం కాదు వాహనదారుల బాధ్యత

**- నాయకులు నజీర్**



**మునిపల్లి ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా ధరించాలని మండలంలోని తక్కడపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నజీర్ సూచించారు. ఆదివారం మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తా లోని ఎన్ గార్డెన్‌లో ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించ కుండా వాహనాలు నడపడంతో ప్రమాదాల కు గురై తీవ్ర గాయాలతో పాటు మృతి చెందడం జరుగుతుందని అన్నారు. ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. హెల్మెట్ మీకు రక్షణ కవచం - మీ కుటుంబానికి అభయహస్తమని గుర్తు చేశారు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ వాడకంపై అనేక విధాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ వాహనదారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు తలకు గాయం కాకుండా మీకు మీ కుటుంబానికి రక్షణగా నిలిచే హెల్మెట్ తప్పకుండా ధరించాలని ద్విచక్ర వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.


## మెదక్ జిల్లా ఇన్చార్జిగా నీలం నర్సింలు నియామకం



**మెదక్ ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా ఇంచార్జీగా కామారెడ్డి పట్టణానికి చెందిన సంఘ రాష్ట్ర కార్యదర్శి నీలం నరసింహులును నియమిస్తూ.. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ లో నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ శిబిరం కార్యక్రమంలో 33 జిల్లాలకు ఇంచార్జీ లను నియమించారు. ఈ మేరకు మెదక్ జిల్లా ఇన్చార్జిగా నర్సింహులు ను నియమించారు. ఈ నియామకం ద్వారా జిల్లాలోని మున్నూరు కాపుల సంక్షేమ కార్యక్రమాలకు ఒక నిర్దిష్ట రూపం లభించనుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ నియామకంపై పట్టణ సంఘ సభ్యులు నరసింహులుకు అభినందనలు తెలిపారు.

# ఈనెల 27 నుంచి మే రెండు వరకు బాలల భద్రత సంక్షేమ వారోత్సవాలు

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు - బాలల భద్రత & రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గూగుల్ మీట్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా సంక్షేమ శాఖ, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, పోలీస్ వివిధ సంక్షేమ శాఖ అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించి 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు - బాలల భద్రత & రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారంనిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు - బాలల భద్రత & రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు ఇందుకుగాను ఆర్డీవోలు, ఎంపీడీవోలు, పోలీస్ , మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన శిశు సంరక్షణ సంస్థలలో అనంతర సంరక్షణ, పోలీస్ శాఖ/ఈగిల్ టీమ్ ద్వారా స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, ఉంటుందన్నారు.

28వ తేదీన బాల్య వివాహం బతుకు ఆగం, కౌమార గర్భాలు, పలాయన కేసులు, బాల్య వివాహాలపై అవగాహన నినాదంతో స్నేహ గ్రూప్ సమావేశాలు ఉంటాయన్నారు. 29వ తేదీ- సైబర్ నేరాలపై అవగాహన, గ్రామ బాలల రక్షణ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30వ తేదీన - కలెక్టరేట్ కార్యాలయంలో దత్తత కార్యక్రమం మరియు అవగాహన కల్పించడం, దత్తత సహాయ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉయ్యాలలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే -01 తారీఖున బాల్ భరోసా ప్రారంభ అభివృద్ధి స్క్రీనింగ్ పిల్లల చిన్ననాటి దశ 0 నుంచి 5 సంవత్సరాలు మెదడు అభివృద్ధికి చాలా ముఖ్యమైన కాలం బాల్ భరోసా కార్యక్రమం ద్వారా పిల్లల అభివృద్ధిలో ఉండే ఆలస్యాలను ముందుగానే గుర్తించి వారికి సమయానికి అవసరమైన సహాయం అందించడం పై దృష్టి పెడుతుంది ఈ కార్యక్రమం మండల ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్ లో నిర్వ హించడం జరుగుతుందన్నారు. 2వ మత్తు పదార్థాల దుర్వినియోగ నివారణ మత్తు పదార్థాలు దుర్వినియోగం అంటే డ్రగ్స్ మద్యం లేదా పొగాకు వంటి పదార్థాలను హానికరంగా ఉపయోగించడం కౌమార దశలో ఉన్న పిల్లలకు కొన్ని కారణాల వల్ల ఇవి ఉపయోగించడం ప్రారంభించడం కాబట్టి ముందు గానే నివారణ చాలా ముఖ్యమైందని తెలిపారు.

సంక్షేమ వారోత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించి అధికారులందరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రా రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, ప్రత్యేక అధికారులు మండల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**కౌడిపల్లి ఏప్రిల్ 26, (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ అభయ రామాలయంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొడా శ్రీనివాస్ గుప్త, ఆధ్వర్యంలో వాసవి శ్రీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు శ్రీ అభయ రామాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఆలయ పూజారి పనింద్ర శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొడ శ్రీనివాస్ గుప్తా, మాట్లాడుతూ మన కులదైవం ఆదపడుచుగా ఆరాధించబడిన మాత వాసవి కన్యకా పరమేశ్వరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అర్శించదగ్గ విషయమని అన్నారు. ఆర్యవైశ్యుల ఆర్థిక అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉడత వెంకటేశం గుప్తా, నాయకులు ఉడత మురళి గుప్తా, ఉడత రాజు గుప్తా,నాన్న వెంకటేశం గుప్తా, బచ్చు సంతోష్ గుప్తా, ఉడుత రవీందర్, ఉడత శ్రీనివాస్ గుప్తా, బాలకిషన్ గుప్తా,



సిద్దిరాములు గుప్తా, కాశెట్టి శ్రీనివాస్ గుప్తా, బాలరాజ్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, కుర్మా లక్ష్మణ్, చుక్కాపురం ప్రశాంత్ గుప్తా, నర్సింలు గుప్తా, శ్రీధర్ గుప్తా, సంగమేశ్వర్ గుప్తా, శేఖర్ గుప్తా, సంతోష్ గుప్తా, మురళి గుప్తా, లక్ష్మీనారాయణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన మహమ్మద్ సుభాన్ సెట్

**- అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**
బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ సుభాన సెట్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆ మరణ వార్త విన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలోని శాంతి నగర్ లో నివాసంకి చేరుకొని మహమ్మద్ సుభాన్ సెట్ పార్థ దేహానికి నివాళులు అర్పించారు అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా అంత్యక్రియల్లో పాల్గొని మృతుడికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నర్సింలు ,కౌన్సిలర్ జాఫర్, మాజీ కౌన్సిలర్ లు మాజిత్, విష్ణు, నాయకులు మసూద్, అజీమ్,దిడ్డి విఠల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో 29 నుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**మాగనూర్ (జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఈ నెల 29 నుంచి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలో ఈ నెల 29 నుంచి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ ,కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.29న బుధవారం నరసింహ స్వామి జయంతి ఆలయ పూజారి రాములు ఇంటి నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలు పల్లకి లో ఆలయానికి తీసుకొస్తారన్నారు. అనంతరం స్వామి వారికి అభిషేకం, నైవేద్యం, ధ్వజారోహణ కార్యక్రమాలు ఉంటాయన్నారు.30న గురువారం స్వామివారికి గంధలేపనం,విశిష్ట అభిషేక సేవ నిర్వహిస్తారు. 1న శుక్రవారం ఉదయం 5.15 గంటలకు ప్రభోత్సవం, 10:08 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం, తరువాత గండ జ్యోతులు,సాయంత్రం గంగా పూజ, తెప్పోత్సవం రాత్రి 9 గంటలకు రెట్టపట్ల పోటీలు జరుగుతాయని అన్నారు. అదేవిధంగా

2న శనివారం తెల్లవారు జామున 5 గంటలకు రథోత్సవం నిర్వహిస్తారని తెలిపారు.సాయంత్రం పాల ఉట్లు కార్యక్రమం నిర్వహిస్తారు.3న ఆదివారం ఉదయం 8.45 గంటలకు శేషవాహన సేవా,గరుడ వాహన సేవా,సాయంత్రం4.55 గంటలకు హనుమాన్ వాహన కార్యక్రమాలు జరుగుతాయి ఉన్నారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఆలయం నుండి పూజారి రాములు ఇంటికి చేరుస్తారన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని చెప్పారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పనిచేసిన పి. ప్రావీణ్య ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీగా బదిలీ అయ్యారు.బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాధురి, కలెక్టరేట్ సిబ్బంది నూతన కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పది రోజుల్లోనే చోరీ ఫోన్ రికవరీ

**- కొల్చారం పోలీసుల పనితీరు సూపర్...**



**కొల్చారం, ఏప్రిల్ 26, (జనంసాక్షి):** చోరీకి గురైన సెల్‌ఫోన్‌ను కేవలం పది రోజుల్లోనే రికవరీ చేసి యజమానికి అప్పగించడం ద్వారా కొల్చారం పోలీస్ స్టేషన్ సిబ్బంది తమ సమర్థతను మరోసారి నిరూపించారు. అప్పాజీపల్లి గ్రామానికి చెందిన తిమ్మకపల్లి గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి, సాంకేతిక ఆధారాలతో వేగంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఫోన్‌ను ఉపయోగిస్తున్న వ్యక్తిని గుర్తించి పట్టుకుని, మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌ను అసలు యజమానికి ఏఎస్ఐ సుధాకర్ చేతుల మీదుగా అప్పగించారు. పోలీసుల చురుకైన చర్యలపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ మొబైల్ పోయిన వెంటనే ఫిర్యాదు చేస్తే త్వరగా రికవరీ చేయడం సులభం అవుతుందని ప్రజలకు సూచించారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**కొల్చారం, ఏప్రిల్ 25,(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామానికి చెందిన శేగ్గారి నరేందర్ గౌడ్ (49) కౌడిపల్లి శివారులోని బట్టమ్మగుడి వెనకాల 100మీటర్ల పరిధిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఇటీవల తమ ఇద్దరు కూతుర్ల వివాహం కావడంతో చేసిన అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య నాగమణి ఇద్దరు కూతుళ్లు కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

**- చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి**
**- అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత**



**చేర్యాల ఏప్రిల్ 26(జనంసాక్షి):** అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని చేర్యాల ఎస్సై గూడ అపూర్వరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కమలాయపల్లిలో ఆదివారం రోజు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తే కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కేసీఆర్ ను విమర్శించే హక్కు కవితకు లేదు

**- చేర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అరుణ, ఉమ**




**చేర్యాల ఏప్రిల్ 26 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు కుమార్తె కవితకు విమర్శించే హక్కు లేదని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత సహకారంతో ఎంపీ అవకాశం ఇస్తే ఓడిపోయి ఖాళీగా ఉంటే తమ పార్టీ అధినేత గుర్తించి ఎమ్మెల్సీగా చేశారని గుర్తు చేశారు. కొత్త పార్టీ పెట్టిన ఆమె తమ రాజకీయాలు తాను చేసుకోమని కెసిఆర్ జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కమలపురం గీతాంజలి, నిమ్మ సుప్రజా, కో ఆప్షన్ సభ్యులు బీరెడ్డి మేరీలమ్మ ఉన్నారు.

## గదిలోకి వెళ్లి.. తిరిగి రాని లోకాలకు



**పాపన్నపేట, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మద్యం సేవించి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన యూసుఫ్ పేట గ్రామంలో జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. గ్రామానికి చెందిన ఎర్ర అశోక్ (31) వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. గత కొంత కాలంగా మద్యం సేవించి ఇంటికీ వస్తున్నాడు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి మద్యం సేవించి రాత్రి సమయంలో ఇంటికి వచ్చాడు. కుమారుడికి అనారోగ్యంగా ఉంది త్వరగా రమ్మని చెప్తే ఆలస్యంగా ఇంటికి వచ్చావు,ప్రతి రోజు ఇలా మద్యం సేవిస్తే ఎలా అని భార్య లక్ష్మీ అనడంతో క్షణికావేశంలో ఇంట్లోని ఓ గదిలోకి వెళ్లి ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంత సేపటికి బయటకు రాకపోవడంతో కుటుంబీకులు గది తలుపు లాక్ పగులగొట్టి చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

## డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్నాం.. సర్పంచ్ గారు కనకరించండి..

**- 20 సంవత్సరాలలో ఐదుగురు సర్పంచులు మారారు.గ్రామంలో డ్రైనేజీలు సిసి రోడ్లు కరువాయే**

**- మా కాలినికి రోడ్డు డ్రైనేజీలు త్వరగా ఏర్పాటు చేయండి**



**మహమ్మదాబాద్,ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** డెంగు వ్యాధితో బాధపడుతున్నాం. గ్రామ సర్పంచి గారు మాపై దయ చూపించండి.మేము కూడా మీలాగా మనుషులమే.అంటూ.ఓ వ్యక్తి ఆవేదన..మహమ్మదాబాద్ మండలంలోని,గాధిర్యాల్ గ్రామానికి చెందిన,కొత్తపేట హన్మయ్య,గత రెండు నెలలుగా డెంగ్యూ వ్యాధితో బాధపడు తున్నాడంటూ.చేతిలో ఆస్పత్రి స్కానింగ్ రిపోర్టుపట్టుకొని ఆవేదన వ్యక్తం చేశారు.డెంగ్యూ వ్యాధితో రెండు నెలలుగా,ఆస్పత్రిలో చికిత్స పొంది. వచ్చాను సుమారు చికిత్స కొరకు15 వేల రూపాయలు ఖర్చుయింది. ఆవేదన తెలిపారు. కొన్ని ఏళ్ల తరబడి కాలినికి రోడ్లు, డ్రైనేజీ,లేకపోవడంతో,అనారోగ్యానికి గురవుతున్నాము.20 సంవత్సరాలుగా నలుగురు సర్పంచులు మారారు కానీ,మా జీవితాలు మారుతలేవు.డ్రైనేజీ లేక దోమల కాటుకు డెంగ్యూ వ్యాధి కు బలైతున్నము.ఇకనైనా గ్రామ సర్పంచి,గారు కనుకరించి.మా కాలినికి డ్రైనేజ్,సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

## తనిఖీ చేపట్టి.. కడియాలు గుర్తించి



**పాపన్నపేట, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** వెండి కడియాలు చోరీ చేసిన ఘటన మెదక్ జిల్లా ఏడుపాయలలో వెలుగు చూసింది. వనదుర్గమ్మ ఆలయానికి ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ప్రతి ఆదివారం ప్రత్యేక పోలీసు సిబ్బందితో బందోబస్తు ఉంటుంది. ఆదివారం ఓ తల్లి దుకాణంలో సామాగ్రి కొనుగోళ్లు చేస్తున్న తరుణంలో ఆమెతో ఉన్న చిన్నారిని ఓ దుండగుడు ప్రక్కకు తీసుకెళ్లి చిన్నారి కాళ్లకు ఉన్న వెండి కడియాలను తీసి తన లోదుస్తుల్లో దాచుకున్నాడు. విధుల్లో అప్రమత్తంగా ఉన్న క్యూఆర్టీ సిబ్బంది ఈఘటనను గమనించి అనుమానితుడిని అదుపు లోకి తీసుకున్నారు. ప్రారంభంలో తనకు ఏమీ తెలియదని చెప్పి అతడు తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేయగా చిన్నారి వద్ద నుంచి అపహరించిన జత వెండి (సిల్వర్) కడియాలు అతడి వద్ద లభించాయి. పోలీసులు ఆ వెండి ఆభరణాలను చిన్నారి తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడిపై తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పాపన్నపేట ఠాణాకు తరలించారు .

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**తూప్రాన్ ఏప్రిల్ 26(జనంసాక్షి):** వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు తూప్రాన్ లో ఘనంగా జరిగాయి ఐ వి ఎఫ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగాయి ఉదయం శివాలయం నుండి వాసవి మాత విగ్రహంతో 108 కలిశాలతో భారీ ఊరేగింపు తో వైశ్య సంఘ భవనానికి తీసుకువచ్చి అభిషేకం నిర్వహించారు అనంతరం వేద బ్రాహ్మణులతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర కోశాధికారి నారాయణ గుప్తా వైశ్య సంఘం అధ్యక్షులు కొవ్వూరు శ్రీనివాస్ మహిళా సంఘం అధ్యక్షురాలు గబ్బుల సంతోష మహిళ నాయకురాలు తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి పూజా కార్యక్రమాలు ఎంతో వైభవంగా కన్నుల పండగ జరిగింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరుతుంది



**తూప్రాన్ ఏప్రిల్ 26(జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరుతుందని పోతారం సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ తెలిపారు పోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన తర్వాత మాట్లాడా రూ. పోతారం గ్రామంలో మన్నే భాషమ్మ గారి ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నెరవేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద. యాదగిరి, మన్నే. సురేష్, చెలిమేల. పవన్ గౌడ్, మాజీ సర్పంచ్ పుట్ట. ఆంజనేయులు, వడ్ల. రాములు, పులి. హరి గోపాల్, పుట్ట కుమార్, మాస్కురి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి

**- డీఎస్పీ ప్రసన్న కుమార్**



**మెదక్ జిల్లా బ్యూరో చీప్, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న సందర్భంగా, మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని వాసవి మాత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె బోధనలు, అహింసా సిద్ధాంతం, సమానత్వ భావన, సామరస్య సందేశాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, వాసవి మాత అహింస, సహనం, సౌభ్రాతృత్వం, సామాజిక సమానత్వం వంటి మహోన్నత విలువలను సమాజానికి అందించిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆమె బోధనలను తమ దైనందిన జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పడంలో వాసవి మాత ఆలోచనలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. వాసవి మాత ఆశయాలను అందరూ అనుసరించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఆర్ఎస్ఐలు సుభాష్, మహిపాల్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో 398వ స్వచ్ఛభారత్



**తూప్రాన్ ఏప్రిల్ 26 (జనంసాక్షి):** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 398 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. రాక్ గార్డెన్ పరిసర ప్రాంతంలో ప్లాస్టిక్ ను, చెత్తాచెదారాన్ని తొలగించారు. సిసి రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరచారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్ యాదవ్ , ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ గోపి,వార్డు సభ్యులు, జిన్న కృష్ణ, వేణుగోపాల్ ,మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు పోతంశెట్టి పల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల ప్రోగ్రాం

**- మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**

**కొల్చారం, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :** మండల వ్యాప్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేతలు ప్రోగ్రాం యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. నేడు కొల్చారం మండలంలోని పోతాంశెట్టిపల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు ప్రోగ్రాం నిర్వహించబడుతుందని శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు సాదించాలని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు.

# మేడే దినోత్సవాన్ని జరుపుదాం

**- ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

**మల్దకల్ ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఎల్కూరు గ్రామంలో ఆదివారంపార్టీ కార్యాలయంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 140వ మేడే దినోత్సవాన్ని లేబర్ కోడ్స్ రద్దు చేయాలనే డిమాండ్‌తో నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.



అమెరికాలోని చికాగోలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాట ఫలితంగానేప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి,12 గంటల పని విధానానికి దారి తీస్తోందని విమర్శించారు. వందేళ్ల పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతోందని అన్నారు. 2026 ఏప్రిల్ 1 నుండి ఈ నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని ప్రకటించడం దుర్మార్గమని,ప్రజాస్వామిక విలువలను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ప్రశ్నించే గొంతులను అణచివేస్తోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ అంశాలపై మాట్లాడుతూ, ఇరాన్ ప్రజలపై అమెరికా యుద్ధ విధానాన్ని ఖండించడంలో భారత ప్రభుత్వం మెతక వైఖరి ప్రదర్శించిందని విమర్శించారు. ఈ యుద్ధ ప్రభావంతో గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని తెలిపారు. మేడే అమరవీరుల స్ఫూర్తితో హక్కుల కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమములో ఐఎఫ్టిజిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ పిడిఎస్యుజిల్లా అధ్యక్షులు హాలింపాష, నాయకులు ప్రసాద్,బిసన్న,లక్ష్మన్న, భరత్,చందు, మార్క్,దావీదు,కిష్టాఫర్, వర్జరన్న, నవీన్,ఆనందు రాజు,రాజు, ఇబ్రాహిల్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డీసీసీ ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**వెల్దండ ఎప్రిల్ 26 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో ఆర్మీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మట్ట చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి, శాలువతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామస్థాయి రాజకీయాలనుంచి స్థాయికి ఎదిగి, పార్టీని బలోపేతం చేసేందుకు మరింత కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం బిజెపి పార్టీ నూతన కార్యవర్గంలో రాష్ట్ర అన కార్యదర్శిగా ఎన్నికైన నక్కెర కంటి శ్రీనివాసులును శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల సైనిక సంక్షేమ సంఘం సభ్యులు శరత్, ఆర్ శ్రీను, గణేష్, జానీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అధికారికంగా నిర్వహించడం చారిత్రాత్మకం

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** వాసవి మాత జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం చారిత్రాత్మకమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం జడ్చర్ల కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న ఆయన, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జడ్చర్ల ప్రజలందరూ తన కుటుంబ సభ్యులేనని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వచ్చే ఏడాది వాసవి జయంతి వేడుకలను నియోజకవర్గంలో మరింత ఘనంగా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎంపీపీ



**ధరూర్ ఏప్రిల్ 26 (జనంసాక్షి);**

ధరూర్ మండలం కేంద్రంలోని ఓబులోనిపల్లి గ్రామంలో కురువ చిన్న జమ్మన్నకు ఇటీవల కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి హాజరైన మండల మాజీ వైస్ ఎంపీపీ పచ్చర్ల సుదర్శన్ రెడ్డి మరియు కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ గద్వాల అసెంబ్లీ ప్రెసిడెంట్ సురేష్ దీఖవీ= యువ సైనికులు గొర్ల గోవిందు వీరేష్ జమ్మన్న వెంకటన్న పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మహమ్మదాబాద్,గండిడ్:ఏప్రిల్ 26 (జనంసాక్షి) :

ఉమ్మడి గండీడ్ మండలాలలోని,చీకటి పడితే చాలు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు.ఇసుక వ్యాపారులకు అడ్డుకట్ట లేకుండా పోయింది.విచ్చలవిడిగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై పోలీసులు నిఘా పెట్టి.ఎలాంటి అనుమతులు లేని టాక్టర్లను.పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఆదివారంనాడు మహమ్మదాబాద్ మండలంలోని,ధర్మపుర్ గ్రామ వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లును మహమ్మదబాద్ పోలీసులు పట్టుకున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా.అక్రమంగా ఇసుక తరలిస్తున్నవారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## ఈనెల 28న అచ్యుతాపురంలో మెగా ఉచిత వైద్య శిబిరం

**- బండారు రామన్ గౌడ్ 35వ వర్ధంతి సందర్భంగా శిబిరం**

**- వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**



ఈనెల 28న వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో బండారు రామన్ గౌడ్ బండారు 35వ వర్ధంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య శిబిరం నిర్వాహకులు వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి, వనపర్తి జిల్లా లోకల్ బాడీ కలెక్టర్ కీమ్యా నాయక్ ,వనపర్తి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్. జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి , జిల్లా మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ అధ్యక్షుడు సికె బాబు, ఆ గ్రామ సర్పంచి వార్డు సభ్యులు హాజరవుతున్నారని,ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం రక్తదాన శిబిరం అచ్చుతాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్నామని తమ తల్లిదండ్రులు స్వర్గీయ బండారు రామన్ గౌడ్ స్వర్గీయ సూర్యమ్మ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల వైద్య బృందం ఆసుపత్రి సౌజన్యంతో డాక్టర్ల బృందం ఈ శిబిరంలో పాల్గొంటున్నారని ముఖ్యంగా ఈ వైద్య శిబిరంలో గుండె వ్యాధి, జనరల్ మెడిసిన్, మూత్రపిండాల వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, గర్భకోశ వ్యాధులు, ఆర్థోపెడిక్ ఎముకల డాక్టర్లు, కంటి పరీక్షలు, చర్మ వ్యాధులు, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు ఇతర వ్యాధులకు చెందిన డాక్టర్లు హాజరవుతున్నారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్ష కోసం వచ్చే రోగులు ఆధార్ కార్డు తో పాటు రేషన్ కార్డు వెంట తెచ్చుకోవాలని వైద్య శిబిరం నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరారెడ్డి**



**ఉర్కొండ ఏప్రిల్ 26,(జనంసాక్షి);** భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నేడు ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని ఊరుకొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ద్యాప వీరా రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కేటీఆర్, మహబూబ్నగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఆదేశానుసారం మండలంలోని 16 గ్రామపంచాయతీలలో గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు జండా ఆవిష్కరణ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## భారతి నగర్‌లో ఘనంగా వాసవి జయంతి వేడుకలు



**రామచంద్రాపురం,ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** భారతినగర్ డివిజన్‌లోని బొంబాయి కాలనీలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి 4644వ జయంతి మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, వారు దేవిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులతో మాట్లాడి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బొమ్మ చంద్రశేఖర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

